త్తరం యిచ్చేవాడు వెంకట్రావు.

"ఎందుకోయ్"- అని ఒకటి రెండు మార్లు త్రిప్పి పంప ప్రయత్నించాడు ముత్యాలరావు.

కాని వెంకట్రావు తండ్రి త్రిప్పి పంపి పుచ్చుకోవలసిందని కబురు పంపేవాడు. ముత్యాలరావుకు పుచ్చుకోటం తప్పని సరి అయ్యేది.

వెంకట్రావు తండ్రిని ఒక చదువురాని వ్యక్తి క్రింద, జమ చేశాడు గాని, మరో విధంగా యోచనమాత్రం చెయ్యలేదు.

అయితే కొద్దికాలం తర్వాత మాత్రం తెలిసింది. ఆయనగూడా బోర్డు మెంబరే అయినట్లు! ఆ సంగతి తెలిసీ తెలియటంతోటే, ముత్యాలరావుకు ఖంగారు కలిగింది. తానేమో తప్పు చేసినట్లు బాధపడ్డాడు.

ఇకమీద పైవ్యక్తి కనిపించినప్పుడల్లా 'నమస్కారం' చేయటం, కాని సంభాషణ సాగించటం జరిపేవాడు!

స్వతహాగా ముత్యాలరావు కష్టపడి చెప్పేవాడని చెప్పకతప్పదు. ఫలానా మెంబరుగారి కుమారుడన్న సంగతి తెలిసినప్పటి నుంచి, వెంకట్రావుకు మరింత శ్రద్ధతో చదువు చెప్పటం సాగించాడు.

సంవత్సరాంతం పరీక్షల్లో ముత్యాలరావు వద్ద ప్రయివేటు చదువుకొన్న విద్యార్థుల్లో ఒక్క వెంకట్రావే ఫెయిలయ్యాడు. ముత్యాలరావు కష్టపడి చెప్పిన ఫలితంగా అతడి సబ్జెక్టులలో కృతార్థుడయ్యాడు.

ఆ సంగతి వెంకట్రావు తండ్రికేం తెల్సు! ముత్యాలరావుమీద కత్తికట్టాడు! అంతే. తిరిగి వేసవి సెలవుల తర్వాత, స్కూళ్లు తెరచిన నెల తిరక్కుండానే- మరో ఊరు బదిలీ చేయించాడు ముత్యాలరావును. "స్వలాభాపేక్షకులు వీరే" నను కొంటూ- కాకులుదూరని, చీమలు దూరని ఆ గ్రామానికి బయలుదేరాడు ముత్యాలరావు.

స్కెచ్

# ఇంతింతి సత్యభామ

మేడూరి రామకృష్ణ

ఆరోజు కాలేజి వొదిలెయ్యగానే ఇంటర్మీడియెట్ వాళ్ళు "పురుషుడికీ స్త్రీకీ సమాన హక్కులు" సమస్యమీద డిబేట్ కి అసలు నిర్దేశించబడిన అధ్యక్షుడు హాజరవక పోవడంవల్ల, నేను కుర్చీలో కూర్చోనిదే వొదల్లేదు. వాళ్ళ అర్థరహిత విమర్శలకీ, కేకలకీ, మీటింగు పూర్తయ్యేటప్పటికి బాగా ఆలస్యం అవటం వల్ల, నాకు బాగా తలనొప్పి వొచ్చింది. ఇంటి ముఖం పట్టేసరికి బాగా చీకటి పడిపోయింది. మా ఇంటి అరుగుమీద ముగ్గురో నలుగురో అమ్మలక్కలు నుంచుని ఏదో గట్టిగామాట్లాడుకుంటున్నారు. గత్యంతరం లేక, సందుగుండా నడిచి దొడ్డిదారిన వెళ్ళాలిసొచ్చింది ఇంట్లోకి. పెంకు లెగిరిపోయేట్టు సుబ్బులూ, ఆవిడకి వెనకపాటలాగా అదేవోరసని 'అమ్మాజీ', ఓమూల కళ్లు నులుపుకుంటూ 'నాగూ' ఒకటే ఏడుపు. నిమిషానికో స్థాయిలోకి హెచ్చుతూ, మధ్య మధ్య సాహిత్యంతో కూడుకుని ఉన్న ఆ ఏడుపు దగ్గరౌతున్న కొద్దీ నాకు సందేహాలు ఎక్కువై వొణికే కాళ్ళతో లోపల ప్రవేశించా. మా ఆఖరుపిల్ల 'అమ్మాజీ' నన్ను చూడగానే 'నాన్నా' అంటూ వొచ్చి గట్టిగా నన్ను పట్టుకుని ఏడ్చింది. నాకేం అర్థంకాలేదు. మళ్లీ అంతా చక్కగా తెల్లటిబట్టలు వేసుకున్నారు. తలలు దువ్వుకుని ముస్తాబై మరీ ఏడుస్తున్నారు.

ఇటువంటి సమయాల్లో సుబ్బుల్ని పలకరించేందుకు నాకు ధైర్యం చాలదు. ఆవిడ పిల్లల్తో చేరి అల్లరి మొదలెట్టినా, ఏడుపు సాగించినా ఒక అంతకు ఆగదు. ఓదార్చిన కొద్దీ ఎక్కువవుతుంది కాని తగ్గదు. ఎంత ప్రయత్నించినా కారణం కనుపించదు. పరువూ, దిండ్లూ మా ఆవిడ కన్నీటితో తడిసిపోతూన్నాయ్. నా సైకాలజీ గ్రూపూ, రెండు వందలు సంపాదించిపెట్టే నా ప్రొఫెసర్ ఉద్యోగం వ్యర్థం అనిపించాయి. ఎక్కడి

నుంచైనా చెడువార్త వచ్చిందేమో అని ఉత్తరాల కోసం గాలించాను. అటువంటిదేమీ లేకపోగా పైపెచ్చు శుభవార్త ఏమిటంటే రాబోయే వారం ఆవిడకి రేడియో ప్రోగ్రాం ఇచ్చారు. (ఆవిడకి ఇంగ్లీషు రాదు) పోనీ కాస్త ఊపిరి పీల్చుకుందామని వీధి తలుపు తెరిచాను. నా కదలిక మాఆవిణ్ణి మరీ రెచ్చగొట్టింది. వీధిలో ఆడవాళ్ళంతా 'ఏం జరగిందండీ?' అని ఏకకంఠంతో కేక పెట్టేరు. నాకేం తెలుసు? అలాగనటానికి ఇష్టంలేక తలుపు మూసేసి తిన్నగా దొడ్డిలో నూతి చపటా మీదకి వెళ్ళి పైనున్న కందువాని పరిచి ఉదయిస్తూన్న చంద్రుణ్ణి చూస్తూ నా తలనొప్పి, ఆకలీ మరచిపోవాలని వ్యర్థ ప్రయత్నంతో నడుం వాల్చాను. ఓ ఇరవై నిమిషాలు అయివుంటుంది. ఒక్కసారిగా ఏడుపులూ రాగాలూ ఏ. ఆర్. పి. సైరన్ ఆగిపోయినట్టుగా బంద్! ధైర్యం కూడదీసుకుని నెమ్మదిగా లోపలికెళ్ళి చూద్దునుకదా, పెద్దవాడు ఎప్పుడొచ్చాడో, తల్లి చేతికి ఏదో మందు రాస్తున్నాడు. వాడిచెల్లెలు బిస్కట్టు నములుతోంది. రెండోవాడు కన్నీటి మరకలతో నిండిన ముక్కుని తుడుచుకుంటూ గుడ్లురిమి చూస్తున్నాడు అన్నవైపు.

నేను తిన్నగా నా గదిలోకెళ్ళి, బల్లమీద పడిఉన్న "సండే స్టాండర్డు"లోని 48,000 అంకెవైపు చూస్తూ భోజనపు పిలుపుకోసం ఎదురుచూస్తున్నా. ఓ అరగంట అయ్యాక "ఎనిమిదైనా లేవరేమండీ, వేళయిపోతూంది" అంది, ఎప్పుడొచ్చిందో సుబ్బులు కూటికిరా పౌడరు వాసన వేసే తననున్నటిబుగ్గలని బుగ్గలికి తాకిస్తూ. కుర్చీ వెనుకనుంచి భోజనాలదగ్గిర మామూలు ప్రకారం పిల్ల లెవరూ లేరు. అందుకుబదులు శుభ్రంగా ముఖాలుకడుక్కుని ముస్తాబై నాకెదురుగా గుమ్మంమీద కూర్చున్నారు. భోం చేసి బయటికొచ్చేటప్పటికి గుమ్మంముందు జట్కా! అప్పటికప్పుడే సాయబుని మంచి చేసుకుని అమ్మాజీ నాగూ బండిలో చేరారు.

నెమ్మదిగా పెద్దవాణ్ణి మంచి చేసుకుని (వాడే కాస్త నా మాట వినేరకం) నా స్వంత తెలివి దానికి కలిపి గ్రహించిన దేమిటంటే నేను ఆనాడు సాయంత్రం అయిదు గంటలకల్లా కాలేజీనుంచి (మధ్య ఎక్కడా ఆలస్యం చేయకుండా) సరాసరి ఇంటికొచ్చేసి ఇంటిల్లపాదినీ సినిమాకి తీసుకువెళ్ళాలి. ఆవిడా పిల్లలూ సాయంత్రమే భోజనాలు ముగించుకుని నాకోసంఎదురుచూసి, ఆఖరుకు ఎంతకీ నేను కనపడకపోయేసరికి, సినిమా మొదలుపెట్టే టైము అవుతోన్నకొద్దీ ఆవిడ దుఃఖం పట్టరానిదై, ఆకోపంలో ఎందుకోసమో అల్మారులో చెయ్యి పెడితే ఎర్రతేలు కుట్టింది. ఇటు సినిమా బాధా, తేలు బాధా నామీద కోపం ఇవన్నీ ఒకటై రాగాల్లోకి దిగాయి. తల్లి వెనకనే పిల్లా, అన్నయ్య తనని కూడా బజారుకు తీసికువెళ్ళలేదని రెండోవాడూ మొదలుపెట్టారు (పెద్దవాడు తల్లికి మందు తేవడానికి బజారు కెడితే వీడూ ఎందుకూ?)

"ఇంకా లేవరేమండీ ఆట మొదలెట్టేస్తారు. ఇవాళ ఆఖరురోజుకూడా" అంటూ మాఆవిడ.

*Just out!*

## AGASTHIAR'S GUIDE TO THE ENGLISH DETAILED TEXT

***By Eminent Authors***

**The Guide to Ensure Success At the S. S. L. C. and Matric Exams., 1952.**

**Price Re. 1—4—0**

*For Copies apply to:*

**Agasthiar Book Depot**

**Teppakulam, TIRUCHIRAPALLI.**